# Record of the Discussions of J.V. Stalin with the Representatives of the C.C. of the Communist Party of India Comrades, Rao, Dange, Ghosh and Punnaiah.

# భారత కమ్యూనిష్టు పార్టీ కేంద్రకమిటీ ప్రతినిధులు కామ్రేడ్ చండ్ర రాజేశ్వర రావు, S.A. డాంగే, అజయ్ ఘోష్, మాకినేని బసవపున్నయ్యలతో స్టాలిన్ సంభాషణలు

**ఫిబ్రవరి 9, 1951**

## ఉపోద్ఘాతం

ఈ ముఖాముఖి సంభాషణలో (ఇంటర్వ్యూలో) భారత కమ్యూనిష్టు పార్టీ నాయకత్వం లేవనెత్తిన ప్రశ్నలకు స్టాలిన్ తన అభిప్రాయాలను తెలిపాడు. చైనా, భారత దేశాలలో భిన్నమైన ఎత్తుగడల పంథాలు అవసరమవడానికి కారణమైన ఆర్థికవ్యవస్థ గురించి , రైల్వే నెట్ వర్కుల అభివృద్ధి పరంగా దేశాల మధ్య గల ముఖ్యమైన వ్యత్యాసం గురించి సోవియట్ నాయకుడు వివరించాడు. భారత కమ్యూనిష్టులకు స్టాలిన్ ఇచ్చిన

సూచనలలో రష్యా, చైనా విప్లవాల అనుభవాల నుండి ఆయన విస్తారంగా తీసుకున్నాడు. మహత్తర చైనా విప్లవ ఘనవిజయం తరువాత అనతికాలంలోనే ఆ విప్లవం గురించి ఆయన అంచనాలను అవి వెల్లడిస్తాయి కనుక ఆ విశ్లేషణలకు ప్రత్యేక విలువ ఉంది.[1] భారత కమ్యునిష్టు పార్టీ నాయకులలకు ఒక ఉదాహరణగా ఆయన భావించిన చైనా విప్లవ క్రమం, చైనా మార్గం యొక్క ప్రత్యేకతలపై ఆయన విశ్లేషణలకూ, సమకాలీన భారత దేశంలో ఆ మార్గంలో ప్రయాణం చెయ్యాలని ఆకాంక్షించేవారు కార్మికవర్గం మరియు రైతాంగ పాత్రపై చేసే విశ్లేషణలకూ చాలా వ్యత్యాసం ఉంది. భారత విప్లవంల, ప్రత్యేకించి సాయుధ విప్లవంలో, ఈ రెండువర్గాల పాత్ర ఆవశ్యకత గురించి స్టాలిన్ నొక్కి చెప్పాడు. భారత కమ్యునిష్టు ఉద్యమంలో వ్యక్తిగత హింసావాదం పట్ల మొగ్గుచూపుతున్న ధోరణిని ఆయన గమనించాడు. తెలంగాణా ఉద్యమానికి సంబంధించి, అంతర్యుద్ధ మొదటి మొలకలైన ఈ ఉద్యమాన్ని సమర్థించవలసి యుందని స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

భారత ప్రభుత్వ లక్షణాన్ని, విప్లవదశను, విప్లవ మార్గాన్ని, సాయుధ విప్లవం మరియు సాయుధ పోరాటాల స్వరూపాన్ని, భారత విప్లవక్రమంలో కార్మిక కర్షక వర్గాల పాత్రను అర్థంచేసుకొని పార్టీ తన విధానాన్ని పునర్నిర్మించుకోవడానికి స్టాలిన్ అవగాహన దారితీసినందున, భారత కమ్యునిష్టు పార్టీ ముందున్న సమస్యలపట్ల అతని అవగాహన పార్టీ చారిత్రక గమనంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. భారత కమ్యునిష్టు పార్టీ ప్రతినిధులకూ,CPSU (B)[2] కి మధ్య మాస్కోలో సమావేశాలు జరిగిన అనతికాలంలోనే 1951లో పార్టీ కొత్త డాక్యుమెంట్లను (పత్రాలను) తయారు చేసుకోవడంలో ఇది వ్యక్తమయ్యింది.

అయితే, భారత విప్లవం ఎదుర్కొంటున్న ప్రశ్నలకు 1951లో కనుగొన్న పరిష్కారం స్వల్పకాలికమైనదని నిరూపించబడింది. 1953 తరువాత సోవియట్ యూనియన్ లో చోటుచేసుకున్న మార్పులు , ఆ తరువాత మూడు సంవత్సరాలకు CPSU జరిగిన 20వ

మహాసభ ప్రభావంతో CPI యొక్క కార్యక్రమం మరియు వ్యూహాత్మక అవగాహనలో ఆ పరిణామాలకు అనుగుణంగా మార్పు సంభవించింది. జనతా ప్రజాస్వామిక విప్లవ దశ తొలగించబడి దాని స్థానంలో జాతీయ బూర్జువా వర్గానికి మరింత ముఖ్య పాత్రగల జాతీయ ప్రజాస్వామిక విప్లవ దశ చేర్చబడింది, విప్లవాత్మక వ్యూహాలకు బదులు శాంతియుత, పార్లమెంటరీ పంథా వచ్చి చేరింది.3 CPSU 20వ మహాసభ సూత్రీకరణల చట్రంలోనే ఒక అర్ధ శతాబ్దిపాటు భారత కమ్యునిష్టు పార్టీ (CPI) ఉండిపోయింది. భారత కమ్యునిష్టు పార్టీ (CPI) యొక్క మితవాద ధోరణిని వ్యతిరేకిస్తున్న భారత కమ్యునిష్టు పార్టీ మార్క్సిష్టు [CPI (M) జనతా ప్రజాస్వామిక విప్లవానికి తన మద్దతును నొక్కిచెప్పింది, 1951నాటి విప్లవ సూత్రీకరణలను (ఎత్తుగడల పంథాను)సమర్ధించింది. జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని బల పరుస్తూనే 1951లో భారత విప్లవ పంథాను గురించి స్టాలిన్ చేసిన సూత్రీకరణలను సమర్ధించినటువంటి ,భారత కమ్యునిష్టు పార్టీ మార్క్సిష్టు లెనినిష్టు [CPI (ML)] అని పిలవబడే వామపక్ష పార్శ్వంతో ఘర్షణలోCPM కనీసం బయటకైనా ఈ విధానాన్ని సమర్ధించడం కొనసాగించింది.

భారత కమ్యునిష్టు పార్టీ మార్క్సిష్టు [CPI (M)] స్థాపించబడిన దశాబ్దం లోపే, పార్టీ 1951నాటి దృక్పధాన్ని వదిలివేసిందని పార్టీ ప్రధాన కార్యదర్శికి స్పష్టమయ్యింది. ఒక విప్లవకర పార్టీ కోణంనుండి విషయాలను పార్టీ చూడడంలేదని ఆయన ధైర్యంగా పేర్కొన్నాడు:

'లోతైన, పాతుకుపోయిన పార్లమెంటరీ చట్టబద్ధ భ్రమలపైనా, రాబోయే చాలా కాలం వరకు మన పార్టీ మరియూ ఉద్యమం శాంతియుతంగా అభివృద్ధి చెందగల అవకాశాలపైనా మన కార్యాచరణ ఆధారపడి ఉంది. పార్టీ నిర్మాణంలోనూ, ప్రజా సంఘాల నిర్వహణలోనూ రివిజనిష్టు అలవాట్లు, ఆలోచనలు, పనివిధానాలను మనం వదిలించుకోలేక పోతున్నాం.'

కార్మికుల తిరుగుబాట్లతో రైతాంగ పాక్షిక సాయుధ పోరాటాలను సమేకం చేయవలసిన అవసరాన్నీ, రహస్య ఫ్యాక్టరీ మరియూ వర్క్ షాప్ కమిటీలతో బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించవలసిన అవసరాన్నీ, నొక్కి చెప్పిన 1951 ఎత్తుగడల పంథాను వదిలివేయడం గురించి పుచ్చలపల్లి సుందరయ్య పేర్కొన్నాడు.

పార్టీ యొక్క 1951 ఎత్తుగడలపంథా (స్టేట్ మెంట్ ఆఫ్ పాలసీ) నుండి తిరోగమనాన్ని ఆయన ఈ క్రింది విధంగా నొక్కి వక్కాణించాడు:

'... మన (పంథా) మార్గం ఖచ్చితంగా రష్యా మార్గమో లేక చైనా మార్గమో కాక కార్మికవర్గ, రైతాంగ కూటమి ఆధారంగా, సాధ్యమైతే రైతాంగ సాయుధ తిరుగుబాట్లనూ (గెరిల్లా స్థావరాల ఏర్పాటుకూ ఆ తరువాత విముక్త ప్రాంతాల ఏర్పాటుకూ దారితీసే)పారిశ్రామిక మరియూ పరిపాలనా కేంద్రాలలో సాధారణ సమ్మెలనూ సాయుధ తిరుబాట్లనూ ఒకే సమయంలో చేసే (simultaneously synchronizing) స్వతంత్ర మార్గమనీ మనమందరమూ అంగీకరించాము. మన విప్లవాన్ని విజయవంతం చెయ్యడానికి ఈ రెండు ప్రధాన శక్తులను అఖిల భారత స్థాయిలో ఐక్యం చెయ్యవలసిన అవసరం చాలా ఉంది. కానీ, అఖిల భారత స్థాయిలో కార్మిక వర్గాన్నీ, రైతాంగాన్నీ అఖిలభారత సామూహిక ఉద్యమాలకు సన్నద్ధులను చెయ్యడానికి ప్రణాళిక సిద్ధం చెయ్యాలనే పేరున, పార్టీ యొక్క వర్తమాన నిర్మాణ బలహీనతల కారణంగానూ, ప్రజాతంత్ర ఉద్యమాల సాధారణ బలహీనతల కారణంగానూ పార్టీ యొక్క ఇతర ప్రాధమిక కర్తవ్యాలను విస్మరించి, రాజ్యాంగబద్ధ, పార్లమెంటరీ పంథా వైపు మనలను నెడుతున్న మార్గంలోకి మనం ఈ మార్గం నుండి జారిపోతున్నాము. (వక్కాణింపు మూలంలో ఉంది.)

రివిజనిష్టు అలవాటు అని పేర్కొన్న వాటిలో మునిగిపోయిన పార్టీకి నాయకత్వం వహించడంలోని అపసవ్యతను గుర్తించిన సుందరయ్య, 1975 అత్యవసర పరిస్థితి కాలంలో

భారత కమ్యునిష్టు పార్టీ (మార్క్సిష్టు) ప్రధాన కార్యదర్శి పదవికీ, పొలిట్ బ్యూరో సభ్యత్వానికీ రాజీనామా ఇవ్వడం ద్వారా తన ముందున్న ఏకైక గౌరవ ప్రదమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. 4

1960ల చివరిలో సిపిఐ (యం) నుండి విడిపోయిన విప్లవ శక్తులు 1951 కార్యక్రమాన్నుండీ , విప్లవపంధానుండీ చాలా మేరకు ప్రక్కకు తప్పుకున్నారు. సిపిఐ (యం.ఎల్)లోని ప్రధాన ధోరణులు వాటిమూలాలను ఆంధ్రలేఖలోని పి.సి.జోషి, బి.టి.రణదివేలపై విమర్శలలోనూ, తెలంగాణాఉద్యమం లోనూ మరియూ చైనా విప్లవం గురించి వారి అవగాహనపై నేరుగా ఆధారపడి, వారు ప్రత్యక్షంగా ఏర్పరచుకున్న దృక్పధం లోనూ కలిగి ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన పార్టీ చైనా మార్గం స్వీకరించడం పేరున,ఇవన్నీ కూడా చైనా విప్లవ అనుభవాలతో సరితూగుతున్నాయనే భావనతో కార్మిక సంఘాలలో పార్టీ పనిని విరమించుకోవడానికి, వ్యూహాత్మకంగా పార్లమెంటు బహిష్కరణకు, గ్రామీణ ప్రాంతాల ఉద్యమాల ద్వారా పట్టణాలను చుట్టుముట్టడానికి, వ్యక్తిగత తీవ్రవాదాన్ని తమ సైనిక మార్గంగా స్వీకరించడానికి మద్దతు నిచ్చింది. సాయుధ విప్లవంలో కార్మికవర్గాన్ని కలుపుకుపోవలసిన అవసరాన్ని, 1940లలో సిపిఐకి సంబంధించి వ్యక్తిగత హింసావాదం నుండి బయటపడవలసిన అవసరాన్ని గురించిన స్టాలిన్ పరిశీలనలు నూతన పరిస్థితులలో కూడా వాటి ప్రామాణికతను నిలుపుకున్నాయి. పార్టీ ప్రారంభం లో అనుసరించిన పంథా లోని సెక్టేరియన్ పరిమితులను అధిగమించడానికి చేసిన ప్రయత్నాలు చాలా కాలం కొనసాగాయి.

భారత కమ్యునిష్టు ఉద్యమాన్ని అప్పటికే (చుట్టుముట్టిన) ముంచెత్తి ఉన్న అనేక కార్యక్రమాలనూ, ఎత్తుగడల పంథాలనూ అవగాహన చేసుకోవడానికి 1951లో J.V.స్టాలిన్ కూ భారత కమ్యునిష్టు పార్టీ ప్రతినిధి వర్గానికీ మధ్య జరిగిన సమావేశం దాని ఫలితంగా వెలువడిన డాక్యుమెంట్లు ఒక సూచిక పాత్రను వహిస్తాయి. 5

విజయ్ సింగ్

# వివరణలు

1. సోవియట్, చైనా కమ్యునిష్టు పార్టీల నాయకుల మధ్య సంబంధాలను వెల్లడిస్తూ ఇటీవల విడుదలైన పత్రాలు వేటిలోనూ వీటిని చూడలేదు. ఉదాహరణకు, A.M. Ledovskii, 'SSSR i Stalin v cyd"bakh Kitaia. Dokumenty i cvidetel"stva uchastnika sobytii: 1937-1952', Moscow, 1999 మరియూ సోవియట్ చైనా సంబంధాల వ్యవహారాల ప్రచ్ఛన్న యుద్ధ అంతర్జాతీయ చరిత్ర ప్రాజెక్టు పత్రాల అనువాదాలను చూడండి.

2. ముఖ్యంగా భారత కమ్యునిష్టు పార్టీ కార్యక్రమం, ఎత్తుగడల పంథా, భారత కమ్యునిష్టు పార్టీ విధాన ప్రకటనలు. 'భారత కమ్యునిష్టు పార్టీ చరిత్ర పత్రాలు 8వ సంపుటి 1951 – 1956, సంపాదకత్వం మొహిత్సేస్,ప్రచురణ: ప్యూపిల్స్ పబ్లిషింగ్ హౌస్ న్యూ డిల్లీ , 1977లో చూడండి. వీటికి సమాంతరంగా USSR కు చెందిన ఓరియంటల్ స్టడీస్ ఆఫ్ ద అకాడమీ ఆఫ్ సైన్సెస్, 1951 మార్చి, ఏప్రియల్ నెలలో భారత దేశంలోని వర్గశక్తుల పొందికపై విస్తృత చర్చ జరిపింది. వర్తమాన భారత దేశ పరిణామాలపై సోవియట్ యూనియస్ లోని మితవాద అవకాశవాద అంచనాలను సరిచేసుకోవడానికి దారితీసింది. ' భారత దేశంలో వర్గ శక్తుల పొందిక', రివల్యూషనరీ డెమోక్రసీ, సంపుటి VI సంఖ్యా 2, సెప్టెంబరు 2,000 ('The Correlation of Class Forces in India', 'Revolutionary Democracy', Vol. VI, No. 2, September 2000.) లో చూడండి.

3. జనతా ప్రజాస్వామిక విప్లవం అనే అవగాహన నుండి జాతీయ ప్రజాస్వామిక విప్లవం అనే అవగాహనకు మారడం అనేది ఇతరత్రా ఈ క్రింది డాక్యుమెంట్లు "A. Sobelov: 'Peoples' Democracy as a Form of Political Organisation of Society', Communist Review, London, June 1951, 3-21, 'Some Forms of Transition from Capitalism to Socialism', Communist Party Publication, New Delhi, October 1956 (The

parliamentary way to socialism is spelt out here).”లలో చూడవచ్చు.

4. పి. సుందరయ్య, నా రాజీనామా (మై రిజిగ్నేషన్) ఇండియా పబ్లిషర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్, న్యూ డెల్హీ, 1991, పేజీలు 21-23. అత్యవసర పరిస్థితుల కాలంలో హిందూ మతోన్మాద జనసంఘ్ తో కలసి పని చెయ్యాలని, జ్యోతిబసు, E.M.S. నంబూద్రిపాద్, B.T.రణదివే, రామమూర్తులు సూచించిన, ఆచరించిన విధానాలకు సుందరయ్య దిగ్భ్రాంతికి గురయ్యాడు. (పేజీలు 4 – 20)

5. భారత కమ్యునిష్టు పార్టీ (ML) తాత్కాలిక కేంద్ర కమిటీ 1951 కార్యక్రమం మరియు ఎత్తుగడల పంథా నుండి దానిని అనుసరించ వలసిన నిర్బంధమేమీ లేకుండా గుణపాఠం తీసుకున్నదని ఈ సందర్భంలో చెప్పవచ్చు.

# సంభాషణ వివరాలు

కామ్రేడ్ స్టాలిన్ : మీ ప్రశ్నలు అందాయి. నేను వాటికి జవాబిస్తాను. ఆ తరువాత నా అవగాహనను వివరిస్తాను.

ఈ చర్చలను సాయం సమయంలో జరపడం బహుశా కొంత విచిత్రంగా అనిపించవచ్చు. పగలంతా మేము తీరికలేకుండా పనిలో ఉన్నాము. సాయంకాలం 6 గంటలకు పనినుండి తీరిక దొరికింది.

మన చర్చలు కొంత సుదీర్ఘంగా ఉండడం కొంత అసాధారణంగా కనుపించవచ్చు. కానీ అలా చేయకపోతే మన లక్ష్యం నెరవేరకపోవచ్చు. సలహా ఇవ్వడం ద్వారా మీ పార్టీకి సహాయం అందించడానికి వ్యక్తిగతంగా మిమ్మల్ని కలవమని మా కేంద్ర కమిటీ మమ్మల్ని ఆదేశించింది. మీ పార్టీతోనూ, ప్రజలతోనూ మాకు పెద్దగా పరిచయం లేదు. మేము ఈ విషయాన్ని చాలా గంభీరమైన విషయంగా పరిగణిస్తున్నాము.

మీకు మా సలహా ఇచ్చే బాధ్యత ను మేము తీసుకున్నందునే , మేము మీ పార్టీకి నైతిక బాధ్యత వహించాము. పైపైన ఆలోచన చేసి మేము మీకు సలహా ఇవ్వలేము. మేము మీతో కలిసి విషయాన్ని కూలంకషంగా తెలుసుకొని ఆ తరువాత సలహా ఇవ్వాలనుకుంటున్నాము.

దాదాపు విచారణలాగా అగుపిస్తున్న ప్రశ్నల పరంపరను మీముందుంచడం మీకు కొంత విపరీతంగా అనిపించవచ్చు. మా పరిస్థితి అటువంటిది, వేరొక విధంగా మేము చెయ్యలేము. మీరిచ్చిన పత్రాలు పూర్తిచిత్రాన్ని ఇవ్వడం లేదు, అందువలన మేము ఈ పద్ధతిని అనుసరిస్తున్నాము. ఇది చాలా అసంతృప్తికరమైన పని, కానీ మేము

నిస్సహాయులం. పరిస్థితులు ఆవిధంగా మమ్మల్ని బలవంత పెడుతున్నాయి. మనం అసలు విషయం యొక్క మూలాల్లోకి వెళదాము.

రాబోయే భారత విప్లవం గురించి మీ అంచనా ఏమిటని, మీరు అడుగుతున్నారు.

మేము, రష్యన్లం, ఈ విప్లవాన్ని ప్రధానంగా వ్యవసాయక విప్లవంగా చూస్తున్నాము. వ్యవసాయక విప్లవం అంటే భూస్వామ్య ఆస్తిని నిర్మూలించడం, రైతులకు భూమిని పంచడం, భూమి వారి వ్యక్తిగత ఆస్తిగా మారడం. దీనర్థం రైతుల ప్రైవేటు ఆస్తిని ధృవీకరిస్తూ భూస్వామ్య ప్రైవేటు ఆస్తికి ముగింపు పలకడం. ఇవేవీ సోషలిష్టు విధానాలు కావు. సోషలిష్టు విప్లవం ముంగిట భారత దేశం వుందని మేము అనుకోవడం లేదు. ప్రతి చోటా చైనా మార్గం అని చెప్పబడుతూ ఉన్న మార్గం ఇది; అంటే జాతీయ బూర్జువా వర్గం యొక్క ఆస్తులను స్వాధీనం చెయ్యకుండా లేదా జాతీయం చెయ్యకుండా జరిగే వ్యవసాయక, ఫ్యూడల్ వ్యతిరేక విప్లవం ఇది. ఇది బూర్జువా ప్రజాస్వామిక విప్లవం లేదా జనతా ప్రజాస్వామిక విప్లవ మొదటి దశ. చైనాలో ఇంకా ప్రారంభం కాక ముందే తూర్పు యూరపు దేశాలలో ప్రారంభమైన జనతా ప్రజాస్వామిక విప్లవంలో రెండు దశలు ఉన్నాయి. మొదటి దశను వ్యవసాయ విప్లవం లేదా వ్యవసాయ సంస్కరణలు అని మీరు అనుకోవచ్చు. తూర్పు యూరపు లోని జనతా ప్రజా స్వామిక దేశాలు యుద్ధం ముగిసిన తరువాత మొదటి సంవత్సరంలోనే ఈ దశను అధిగమించాయి. చైనా ఇప్పుడు ఈ మొదటి దశలో ఉంది. భారతదేశం ఈ దశను చేరుకుంటున్నది. తూర్పు యూరపులో చూసినట్లు రెండవదశ జనతా ప్రజాస్వామిక విప్లవ లక్షణం, వ్యవసాయక విప్లవం జాతీయ బూర్జువా వర్గ ఆస్తులను స్వాధీనం చేసుకొనే దిశలో ప్రయాణం చెయ్యడం. ఇది ఇప్పటికే సోషలిష్టు విప్లవానికి నాంది. యూరపులోని జనతా ప్రజాస్వామిక దేశాలన్నిటిలోనూ కర్మాగారాలు, పరిశ్రమలు, బ్యాంకులు జాతీయం చేయబడి ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. ఈ రెండవ దశనుండి చైనా ఇంకా చాలా దూరంలో ఉంది. ఈ

దశ భారత దేశంలో కూడా చాలా దూరంగా ఉంది లేదా ఈ దశనుండి భారత దేశం చాలా దూరంగా ఉంది.

చైనా మార్గంలో విప్లవాభివృద్ధిని గురించి కొమిస్ ఫార్మ్ (కమ్యునిష్టు సమాచార బ్యూరో) వార్తాపత్రిక సంపాదకీయం గురించి మీరిక్కడ మాట్లాడుతున్నారు. భారత దేశం సోషలిష్టు విప్లవ మార్గంలో నిలిచిందని పరిగణిస్తూ రణదివే చేసిన ప్రసంగాలకూ, వ్రాసిన వ్యాసాలకూ ఈ సంపాదకీయం ఒక సవాలు. రష్యన్ కమ్యునిష్టులమైన మేము ఇది ప్రమాదకరమైన సూత్రీకరణ అని భావించి దానికి వ్యతిరేకంగా ముందుకు వచ్చి భారత దేశం, చైనా మార్గంలో అంటే జనతా ప్రజాస్వామిక విప్లవం యొక్క మొదటి దశలో వుందని చెప్పాలని నిర్ణయించుకున్నాము. ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా మొత్తం రైతాంగమూ, ధనిక రైతులూ తిరుగుబాటు చేయడానికీ, భూస్వాములు తాము వంటరి వారమైనామని భావించే విధంగా రైతాంగమంతా తిరుగుబాటు చేయడానికి ఒక విప్లవకర సంఘటనను మీరు నిర్మించవలసిన అవసరం ఉంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అన్ని స్థాయిల్లో ప్రగతి శీల జాతీయ బూర్జువా వర్గంతో కూడిన ప్రజల తిరుగుబాటు అవసరం ఉంది. జాతీయ బూర్జువా-ఇంగ్లీషు సామ్రాజ్యవాదుల కూటమిని వేరుపరచడానికి ఇది అవసరం. బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్య వాదులందరినీ ఒక్క దెబ్బలో దేశం నుండి వెళ్ళగొట్టాలనే అభిప్రాయం మీలో ఉన్నది. అటువంటి సంఘటన ని నిర్మించడం అసాధ్యం. మొత్తం జాతీయ సంఘటన యొక్క పదునైన కత్తిని ఇంగ్లీషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తప్పనిసరిగా ఎక్కు పెట్టాలి. అమెరికా సామ్రాజ్యవాదులతో సహా ఇతర సామ్రాజ్యవాదులందరూ మీరు వారిని గురించి పట్టించుకోవడం లేదని అనుకోనివ్వండి. సామ్రాజ్య వాదులందరూ మీకు వ్యతిరేకంగా ఏకం కాకుండా ఉండడానికి ఇది అవసరం. దానికి మీరు వారిమధ్య విభేదాలను విత్తాలి. అమెరికన్ సామ్రాజ్య వాదులు తమకు

తాముగా ఈ పోరాటంలో పాల్గొనాలనుకుంటే, అప్పుడు భారత జాతీయ ఐక్య సంఘటన వారికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవలసి యుంటుంది.

అజయ్ ఘోష్ : ప్రజాస్వామ్య వ్యతిరేక శిబిరానికి అధిపతిగా పరిగణించబడుతున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రస్తుతం ప్రపంచమంతా పోరాటంలో ఉండగా ఒక్క బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మాత్రమే మేమెందుకు పోరాడాలో నాకు అర్ధం కావడం లేదు.

కామ్రేడ్ స్టాలిన్: ఇది చాలా సరళమైన  విషయం.  జాతీయ ఐక్య సంఘటన ఇంగ్లండు నుండే జాతీయ స్వాతంత్రాన్ని కోరుతున్నది కానీ అమెరికా నుండి కానందున ఈ జాతీయ ఐక్య సంఘటన ఇంగ్లండుకు వ్యతిరేకంగా ఉంటుంది. ఇది మీ దేశానికే చెందిన ప్రత్యేకత. భారత దేశం ఎవరి నుండి పాక్షిక విముక్తి పొందింది? ఇంగ్లండు నుండే కాని అమెరికా నుండి కాదు. భారత దేశం అమెరికా పాలిత దేశాల సమన్వయంలో(కామన్ వెల్త్ దేశాలలో) కాక ఇంగ్లండు పాలిత దేశాల సమన్వయంలో (కామన్ వెల్త్ దేశాలలో) ఉంది. మీ సైన్యంలోని అధికారులూ మరియు నిపుణులూ ఇంగ్లాండు వారే కాని అమెరికా వారు కాదు. ఇవి చారిత్రిక సత్యాలు, ఈ సత్యాలను పరిగణలోకి తీసుకోకుండా  ఉండడం సాధ్యం కాదు. అన్ని కర్తవ్యాలనూ, ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదంతో పోరాడే కర్తవ్యాల భారాన్ని పార్టీ  తనపై వేసుకోవద్దని నేను చెప్పాలనుకుంటున్నాను. ఇంగ్లీషు సామ్రాజ్యవాదం నుండి తనను తాను విముక్తం చేసుకొనే ఒకే కర్తవ్యాన్ని చేపట్టడం అవసరం. ఇది భారత దేశ జాతీయ కర్తవ్యం. మనం భూస్వామ్య వర్గాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ధనిక రైతులు శతృవులనడంలో సందేహం లేదు, కాని భూస్వామ్య ప్రభువుల తోటీ, ధనిక రైతుల తోటీ ఒకే మారు పోరాడడం తెలివిమాలిన పని. ధనిక రైతులతో పోరాడడం, భూస్వామ్య వ్యవస్థపై పోరాడడం అనే రెండు భారాలను స్వయంగా తలకెత్తుకోవడం అసమంజసమైనది. నీవు ఒంటరివి కావడం గాక  శతృవును ఒంటరిని చేసే విధంగా ఐక్యసంఘటన కట్టడం అవసరం.

కాబట్టి చెప్పాలంటే, ఇది కమ్యూనిష్టు పార్టీ పోరాటాన్ని సులభతరం చేసే ఎత్తుగడ. తెలివైన వాడెవ్వడూ భారాలన్నిటినీ ఒకే మారు తనపై వేసుకోడు.  భూస్వామ్య వ్యవస్థనూ,బ్రిటిష్ సామ్రాజ్య అవశేషాలను నిర్మూలించడమనే ఒకే కర్తవ్యాన్ని చేపట్టడం అవసరం. ఫ్యూడల్ ప్రభువులను ఒంటరి చెయ్యడానికీ, నిర్మూలించడానికీ, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కూలద్రోయడానికీ, ఇతర సామ్రాజ్యవాద దేశాలతో ప్రస్తుతానికి తలపడవద్దు. ఈ విధంగా మీరీ మార్గంలో వెళితే – అది మీ భారాన్ని తగ్గిస్తుంది. ఒక వేళ అమెరికా సామ్రాజ్యవాదులు వేలు పెడితే, అప్పుడు వారికి వ్యతిరేకంగా పోరాటం చెయ్యడం అవసరం అవుతుంది. కాని అప్పుడు దాడి చేసింది మీరు కాక వారని ప్రజలకు తెలుస్తుంది. ధనిక రైతులతోనూ, అమెరికా వారితోనూ పోరాడవలసిన సమయం తప్పకుండా వస్తుంది. కానీ అది కొంత కాలం తరువాతే. వారి వంతు తర్వాత వస్తుంది.

అజయ్ ఘోష్: ఇప్పుడు నాకు స్పష్టమయ్యింది.

S.A. డాంగే : అమెరికా సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా ప్రచారం, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడానికి, వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడానికి ఇది ఆటంకం కాదా?

కామ్రేడ్ స్టాలిన్: కాదు. వారు ప్రజా శత్రువులు, వారికి వ్యతిరేకంగా పోరాడడం అవసరం.

S.A. డాంగే : అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం జరపవలసిన సందర్భంలో ఎవరూ దీనిని అవకాశవాదమని విమర్శ చేయకుండా ఉండడానికి నేనీ ప్రశ్న వేసాను.

కామ్రేడ్ స్టాలిన్: శత్రువుని తెలివిగా ఒంటరిని చేయవలసి ఉంది. మీరు ఇంగ్లీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవాన్ని తీసుకు వసున్నారు, అమెరికా వారికి వ్యతిరేకంగా కాదు. ఒకవేళ అమెరికా వారు జోక్యం చేసుకుంటే, అది వేరే విషయం.

రావు (చంద్ర రాజేశ్వర రావు): భూస్వామ్య దోపిడీకి పాల్పడుతున్న ఒక చిన్న భాగం ధనిక రైతులలో ఉంది. వారు భూమిని కౌలుకు తీసుకుంటారు, వడ్డీ వ్యాపారం చేస్తుంటారు. సాధారణంగా వారు భూస్వాముల పక్షం వహిస్తారు.

కామ్రేడ్ స్టాలిస్: ఇదేమంత ముఖ్యమైనది కాదు. భూస్వామ్య ప్రభువులను తుదముట్టించడమనే ప్రధాన కర్తవ్యంతో పోల్చి చూసినప్పుడు, ఇది ఒక నిర్దిష్ట కర్తవ్యం. మీ ప్రచారంలో మీరు ధనిక రైతులకు వ్యతిరేకంగా కాక భూస్వాములకు వ్యతిరేకంగా మాట్లాడవలసి ఉంటుంది. మీ అంతట మీరే ధనిక రైతులను భూస్వాముల ఒడిలోకి నెట్టరాదు. భూస్వాములకోసం మిత్రులను సృష్టించవలసిన అవసరం మనకు లేదు.

గ్రామాలలో ధనిక రైతులు గొప్ప ప్రభావాన్ని కలిగి ఉంటారు. ధనిక రైతులు తమ స్వంత సామర్థ్యంతో జీవిస్తున్నాడని పేద రైతులు భావిస్తారు. రైతాంగం నుంచి విడిపోయే అవకాశాన్ని ధనిక రైతుకు కల్పించవలసిన అవసరం లేదు. మీ భూస్వామ్య ప్రభువులు రాచరికానికి చెందిన వారా?

రావు: అవును

కామ్రేడ్ స్టాలిస్: రైతులు రాచరిక ప్రభువులను ఇష్టపడరు. భూస్వామ్య ప్రభువులకు రైతాంగంలోనే మిత్రులు ఉండే అవకాశాన్ని ఇవ్వకుండా ఉండడానికి ఇక్కడ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి.

పున్నయ్య(మాకినేని బసవ పున్నయ్య): జాతీయ బూర్జువా వర్గం విషయంలో మా మధ్య గందరగోళం ఉంది. జాతీయ బూర్జువా వర్గాన్ని సరిగ్గా ఎలా అర్థం చేసుకోవాలి?

కామ్రేడ్ స్టాలిస్: మరొక దేశాన్ని స్వాధీనం చేసుకునే రాజకీయాలే సామ్రాజ్యవాదం. మీ జాతీయ బూర్జువా వర్గం ఇతర దేశాలను స్వాధీనం చేసుకోవాలని నిజంగా

అనుకుంటున్నదా? బ్రిటిష్ సామ్రాజ్యవాదం భారత దేశాన్ని స్వాధీనం చేసుకున్నది. జాతీయ బూర్జువా వర్గం – మధ్య, పెద్ద పెట్టుబడిదారులు జాతీయ దోపిడీ దారులు. మీరు వారి కొనసాగింపుకు వ్యతిరేకం కాదని, విదేశీ శతృవు, ఇంగ్లీషు సామ్రాజ్యవాదులకు మాత్రమే వ్యతిరేకమని వారికి మీరు చెప్పడం అవసరం. ఈ జాతీయ బూర్జువావర్గంలో మీతో కలిసివచ్చే అనేక శక్తులుంటాయి. జాతీయ బూర్జువావర్గంలో పై భాగం ఇప్పటికే సామ్రాజ్యవాదులతో పొత్తులో ఉంది, కానీ అది ఒక భాగం మాత్రమే, అంతేకాక అదేమంత పెద్దది కాదు. భారత దేశ సంపూర్ణ స్వాతంత్రానికి జరిగే పోరాటంలో మద్దతు ఇవ్వడానికి, ప్రాధమికంగా బూర్జువావర్గానికి ఆసక్తి ఉంది. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించడంలో దానికి ఆసక్తి ఉంది. బూర్జువా (పెట్టుబడిదారీ) వర్గానికి మార్కెట్ (వాణిజ్యం), ఒక మంచి మార్కెట్ కావాలి. రైతాంగానికి భూములు వస్తే సరకులు కొనగల ప్రజలు ఉంటారు, అంతర్గత మార్కెట్ ఏర్పడుతుంది. వీటన్నిటినీ పత్రికలలో వివరించడం అవసరం. జాతీయ బూర్జువా వర్గం ఆంగ్లేయుల వైపు మళ్ళకుండా ఉండడానికి ఇది మీకు ప్రయోజనకారిగా ఉంటుంది. ఆంగ్ల సామ్రాజ్యవాదులు భారత దేశంలో కొత్త మిత్రులను పొందలేని విధంగా మీరు విషయాలను నిర్దేశించాలి. చైనాలో బూర్జువాల ఆస్తులను స్వాధీనం చేసుకొనే చర్యలేమీ తీసుకోలేదు. జపాన్ వారి ఆస్తులు మాత్రమే చైనాలో జాతీయం చెయ్యబడ్డాయి, అమెరికా వారి సంస్థలను వేటినీ కూడా జాతీయం చెయ్యలేదు, అవి పనిచేస్తూనే ఉన్నాయి. మీ విప్లవం, చైనా విప్లవం తరహా లాటిదైతే మీ దేశ బూర్జువా వర్గాన్ని ఆంగ్లేయ సామ్రాజ్యావాదులవైపు నెట్టే అటువంటి చర్యలను ప్రస్తుతానికి మీరు చేపట్టరాదు. మీ చైనా మార్గం ఈ విధంగా ఉంది. చైనాలో జాతీయ బూర్జువా వర్గం శత్రువు వైపుకు పోలేదు, ఇప్పుడు వారు అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ ముందుకు వచ్చారు, వారు చైనా ప్రజా ప్రభుత్వానికి సహాయపడుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాదులు చైనాలో ఒంటరిపాలైనారని వారు పరిగణించడాన్ని ఇది సూచిస్తున్నది. భారత దేశ విభజన

విషయానికి వస్తే, ఇది ఆంగ్లేయుల కుట్ర. మీరు కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందిస్తుంటే, దానిలో భారత దేశం, పాకిస్తాన్, సిలోన్ల మధ్య ఆర్థిక మరియు సైనిక సమాఖ్య మనకు కావాలని మీరు తప్పక చెప్పాలి. కృత్రిమంగా ఒకదానినుండి మరొకటిగా వేరు చేయబడిన ఈ మూడు దేశాలూ దగ్గరకు వస్తాయి.ఇది ఈ మూడుదేశాలూ తమంత తాముగా ఐక్యమవడంతో ముగుస్తుంది. ఈ మూడుదేశాలనూ దగ్గరకు చేర్చాలనే ప్రతిపాదనను ముందుకు తెస్తే ప్రజలు మిమ్మల్ని సమర్ధిస్తారు. పాకీస్తాన్, సిలోన్లలోని ఉన్నత వర్గాల వారు దీనిని వ్యతిరేకిస్తారు కానీ వారిపై ప్రజలకు సందేహాలు ఉన్నాయి. ఈ కృత్రిమ విభజన ముఖ్యంగా బెంగాల్ లో స్పష్టంగా కనుపిస్తుంది. బెంగాలు రాష్ట్రం తనకొచ్చిన మొదటి అవకాశం లోనే పాకీస్తాన్ నుండి విడిపోతుంది.

S.A.డాంగే: జాతీయ బూర్జువా గురించి అవగాహన మాలో ఈ విధంగా ఉంటోంది: మధ్య బూర్జువాని జాతీయ బూర్జువా అనడం జరుగుతోంది. భారత దేశంలో బడా బూర్జువా ఇంగ్లీషు సామ్రాజ్యవాదుల వైపుకు మళ్ళారు.

కామ్రేడ్ స్టాలిన్: పూర్తిగా ఆంగ్లేయుల ఆధీనంలో ఉన్న బ్యాంకులు భారత దేశంలో ఉన్నాయా?

S.A.డాంగే: అవును, భారతదేశంలో ఆంగ్లేయుల బ్యాంకులు మరియు ఉమ్మడి బ్యాంకులూ ఉన్నాయి. మాకార్యక్రమంలో బడా బూర్జువా వర్గ ఆస్తులను, అంటే బ్యూరోక్రాటిక్ (అధికారస్వామ్య) పెట్టుబడులను, జాతీయం చెయ్యాలనే డిమాండు ఉంది.

కామ్రేడ్ స్టాలిన్: అది బ్యూరోక్రాటిక్ (అధికారస్వామ్య) పెట్టుబడి కాదు, పారిశ్రామిక వాణిజ్య మూలధనం (industrial trading capital). చైనాలో బ్యూరోక్రాటిక్ (అధికారస్వామ్య) పెట్టుబడి, ప్రభుత్వం ద్వారా ఆస్తులు కూడబెట్టింది. అది ప్రభుత్వ మూలధనం, పారిశ్రామిక మూలధనం (పెట్టుబడి) చాలా స్వల్పం. అమెరికా వారితో

ప్రత్యేకమైన ఒప్పందాల ద్వారా 'సస్' కుటుంబం మరి ఇతర కుటుంబాలు సొమ్ము సంపాదించాయి. బడా పారిశ్రామికవేత్తల మరియూ వ్యాపారుల సంస్థలు చైనాలో చెక్కు చెదరకుండా ఉన్నాయి. అమెరికా మరియు ఆంగ్లేయ బ్యాంకింగ్ పెట్టుబడులతో పొత్తు పెట్టుకున్నప్పటికీ బడా పెట్టుబడిదారుల ఆస్తులను జాతీయం చెయ్యమని నేను మీకు సలహా ఇవ్వను. ఎవరైతే శత్రువు వైపు మళ్ళుతారో వారు ఆస్తులను కోల్పోతారని నెమ్మదిగా చెప్పడం మంచిది. మీ విప్లవం ఊపందుకుంటే అటువంటి బడా పెట్టుబడి దారులలో కొందరు నిశ్చయంగా పారిపోతారు. అప్పుడు వారిని ద్రోహులుగా ప్రకటించి వారి ఆస్తులను జాతీయం చెయ్యండి. ఆంగ్లేయ పెట్టుబడులతో కూటమిలో ఉన్నందుకే బడా పెట్టుబడిదారుల ఆస్తులను జాతీయం చెయ్యమని నేను సలహా ఇవ్వను. బడా పెట్టుబడిదారుల ఆస్తులను జాతీయం చెయ్యాలని మీ కార్యక్రమంలో డిమాండు ఉంటే దానిని కొట్టివెయ్యడం అవసరం. కొత్త కార్యక్రమాన్ని లేదా కార్యాచరణ వేదికను మీరు సిద్ధం చేసుకోవాలి. బడా బూర్జువాలను తటస్థం చెయ్యడానికి , మొత్తం జాతీయ బూర్జువా వర్గంలో పదింట తొమ్మిది మందిని వారి నుండి విడగొట్టడానికి అది మీకు తోడ్పడుతుంది. మీ అంతట మీరు కృత్రిమంగా శతృవులను తయారు చేసుకోవలసిన అవసరం లేదు. ఇప్పటికే మీకు చాలా మంది శతృవులు ఉన్నారు, బడా బూర్జువావర్గం యొక్క వంతు వస్తుంది, అప్పుడు తప్పక మీరు వారిని ఎదుర్కోవలసి యుంటుంది. విప్లవం యొక్క సమస్యలు దశలవారిగా నిర్ణయించబడతాయి. దశలను కలగాపులగం చెయ్యవలసిన అవసరం లేదు. దశలను నిర్ణయించడం, నేడు ఒకరిని రేపు మరొకరిని, శతృవులను విడివిడిగా ఓడించడం అవసరం. మీరు బలంగా ఎదిగితే వారందరినీ ఓడించగలరేమో, కానీ ప్రస్తుతానికి మీరింకా బలహీనంగానే ఉన్నారు. మీ ప్రజలు మా విప్లవాన్ని కాపీ చేస్తున్నారు, కానీ అవి వేరు వేరు దశలు. ఇతర సోదర పార్టీల అనుభవాలను విమర్శనాత్మకంగా పరిగణనలోకి తీసుకోవాలి, భారత దేశ నిర్దిష్ట పరిస్తులకు వాటిని అన్వయించాలి. అతివాదులు మిమ్మల్ని విమర్శిస్తారు,

కాని మీరు ఆందోళన పడవలసిందేమీ లేదు. బుఖారిన్ మరియు ట్రాట్స్కీలు అతివాదులవైపు నుండి లెనిన్ ను విమర్శించారు కాని వారు అపహాస్యానికి గురయ్యారు. రణదివే అతివాదులవైపు నుండి మావో జెడాంగ్ ను విమర్శించాడు, కాని మావో జెడాంగ్ మార్గం సరైనది, అతను తన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా నడుచుకున్నాడు. మీ మార్గాన్ని మీరు అనుసరించండి, అతివాద వామపక్షవాదుల అరుపులను లెక్కచేయవద్దు.

## ఇప్పుడు చైనా మార్గం గురించిన రెండవ ప్రశ్న

ఇప్పటికే నేను సామాజిక, రాజకీయ రంగాలకు సంబంధించి చైనా మార్గంపై మాట్లాడాను. ఇది వ్యవసాయక విప్లవం అవుతుంది. సాయుధ పోరాటానికి సంబంధించి, చైనీయులు సాయుధ పోరాటం గురించి మాట్లాడలేదని చెప్పవలసి ఉంది, వారు సాయుధ విప్లవం గురించి మాట్లాడారు. సాయుధ విప్లవాన్ని విముక్త ప్రాంతాలతో, విముక్తి సైన్యంతో నడిచే గెరిల్లాయుద్ధంగా భావించారు. సాయుధ విప్లవం మరియు గెరిల్లా యుద్ధం గురించి మాట్లాడాలి కాని సాయుధపోరాటం గురించి కాదని దీని అర్ధం. 'సాయుధ పోరాటం' అనే పదం మొదట 'కొమిన్ఫార్మ్' (కమ్యునిష్టు సమాచార బ్యూరో) వార్తా పత్రికలలో ప్రస్తావించబడింది. సాయుధ పోరాటం అనే పదం గెరిల్లా యుద్ధం కంటే విస్తృతమైన పోరాటాన్ని సూచిస్తుంది - రైతాంగ సాయుధ గెరిల్లా పోరాటం, కార్మికుల సాధారణ సమ్మెల, తిరుగుబాట్ల సమ్మేళనం అని దీని అర్ధం. స్థాయికి సంబంధించి గెరిల్లా యుద్ధం (పోరాటం) సాయుధ పోరాటం కన్నా సంకుచితమైనది. చైనాలో సాయుధ విప్లవం ఎలా ప్రారంభం అయ్యింది?

1926-27లో కొమింటాంగిష్టుల నుండి చైనా కామ్రేడ్లు విడిపోయారు. కొమింటాంగ్ కు వ్యతిరేకంగా 40 నుండి 50 వేల సైనికులతో వారు ఒక ప్రత్యేక శిబిరంగా గుర్తింపు పొందారు. ఈ సైన్యమే గెరిల్లా యుద్ధానికి పునాది. నగరాలు, రైలు మార్గాల నుండి దూరంగా వారు

అడవులలోనూ, కొండలలోనూ తల దాచుకున్నారు. సహజంగానే చైనా కమ్యునిష్టు పార్టీ కేంద్ర కమిటీ ఎక్కడ ఉంటె అక్కడ వారితో పాటు ప్రాధమిక కార్యకర్తలను చూడవచ్చు. చుట్టుముట్టడం సులభమౌతుంది కనుక చైనా విముక్తి సైన్యం పట్టణాలలో స్థిరపడలేదు. చుట్టుముట్టబడకుండా, నాశనం చేయబడకుండా ఉండటానికి గాను వారు పట్టణాలకూ, రైలు మార్గాలకూ చాలా దూరంగా స్వతంత్ర పార్టిసాస్ కేంద్రాల శ్రేణులను నిర్మించారు. ముట్టడికి గురైనప్పుడు, ఆ ముట్టడి నుండి బయటపడి, పాత విముక్త ప్రాంతాలను వదలివేసి, కొత్త విముక్త ప్రాంతాలను సృష్టించారు. పోరాడకుండా ఉండడానికి ప్రయత్నించార. ఈ విధానాన్ని వారు ఎంతగా కొనసాగిస్తే అంతగా చైనా కమ్యునిష్టులు కార్మికుల నుండీ దూరమయ్యారు. కార్మికులతో సంబంధాలను తెంచుకోవాలని మావో జడాంగ్ కోరుకోలేదు కానీ పార్టీజాస్ వార్ మార్గం అందుకు దారితీసింది, పట్టణాలతో సంబంధాన్ని అతను కోల్పోయాడు. ఇది చాలా అవసరం. చివరకు వారు ఎనాస్ లో స్థిరపడ్డారు, అక్కడ వారు తమని తాము చాలాకాలంపాటు రక్షించుకున్నారు. తమకు తాముగా వారు రైతులను పిలిచారు, వ్యవసాయక విప్లవాన్ని ఎలా సాగించాలో వారికి నేర్పారు, తమ సైన్యాన్ని విస్తరించారు, దానిని బలమైన శక్తిగా మార్చారు. కాని ఈ కాలమంతా వారు తమ పార్టీజాస్ వార్ మనస్తత్వాన్ని వదులుకోలేదు.

విముక్తి పొందిన గెరిల్లా ప్రాంతమంటే ఏమిటి? ఇది దేశంలో కేవలం ఒక ద్వీపం వంటిది, దీనికి వెనుకతట్టు ఉండదు, ఇది ముట్టడికి గురి కావచ్చు, దిగ్బంధానికి గురి కావచ్చు, ఆధారపడటానికి దానికి వెనుకతట్టు లేదు. (చైనాలో) అదే జరిగింది. ఎనాస్ ముట్టడికి గురయ్యింది, పెద్ద ప్రాణనష్టంతో చైనా కమ్యునిష్టులు ఆ ప్రాతాన్ని వదిలి వెళ్ళారు. చైనా కమ్యూనిష్టులు మంచూరియాకు తరలి వెళ్లాలని నిర్ణయించుకొని ఉండకపోతే ఇది దీర్ఘకాలంపాటు కొనసాగి ఉండేది. మంచూరియాకు తరలివెళ్ళిన తరువాత వారి పరిస్థితి వేగంగా మెరుగుపడింది. వెనుక తట్టుగా ఒక స్నేహపూర్వక దేశం ఉంది. ఈ గెరిల్లా

ప్రాంతం ఇప్పుడు ఒక ద్వీపం కాదు. ఇది ఒక కొసలో USSRపై ఆధారపడిన ద్వీపకల్పం వంటిది. దీని తరువాత చైనా గెరిల్లాలను చుట్టుముట్టే అవకాశం చియాంగ్ కై షేక్ కు లేకుండా పోయింది. దీని తరువాత మాత్రమే, చైనా కమ్యునిష్టులు విశ్రాంతి తీసుకున్న తరువాత మాత్రమే, వారికి ఉత్తరం నుండి దక్షిణానికి ఎదురు దాడి చేసే అవకాశం చిక్కింది. ఇదీ చరిత్ర. దీనినుండి ఏమి తెలుస్తున్నది? రైతాంగ గెరిల్లా యుద్ధం ఒక తీవ్రమైన విషయం మరియు విప్లవానికి పెద్ద విజయం. ఈ రంగంలో విప్లవకార్యాచరణకు, ప్రత్యేకించి వెనుకబడిన దేశాలకు, చైనా వారు నూతన అనుభవాలను అందించారు. సహజంగానే 80 నుండి 90 శాతం ప్రజలు రైతాంగంగా ఉన్న ప్రతి దేశంలోని కమ్యూనిష్టులు తమ పోరాటాల అంబులపొదిలో ఈ పద్ధతిని తప్పనిసరిగా అనుసరించాలి. ఇది వివాదరహితమైనది. కానీ చైనా కామ్రేడ్ల ఈ అనుభవం, విముక్తి పొందిన ప్రాంతాలతో సాగే సాయుధ గెరిల్లా పోరాటానికి కూడా చాలా **బలహీనతలూ** ఉన్నాయని తెలియజేస్తుంది. ఈ లోపాలేమిటంటే, ఈ గెరిల్లా విముక్త ప్రాంతాలు నిరంతరం దిగ్బంధాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉన్న ద్వీపాల వంటివి. స్థిరమైన వెనుక తట్టు ప్రాంతాన్ని సృష్టించడం ద్వారా, స్నేహపూర్వక పొరుగుదేశంతో సంబంధాలు ఏర్పరుచుకుని, దానిపై ఆధారపడి, ఆ దేశాన్ని తన స్థిరమైన వెనుకతట్టు ప్రాంతంగా మలచుకోవడం ద్వారా మాత్రమే ఈ దిగ్బంధాన్ని విజయవంతంగా బ్రద్దలుకొట్టడం సాధ్యమౌతుంది. చైనా కామ్రేడ్లు మంచూరియాకు తరలివెళ్ళే సరైన నిర్ణయాన్ని తీసుకున్నారు. వారీవిధంగా చేసి ఉండకపోతే పరిస్థితులు యే విధంగా పరిణమించేవో నాకు తెలియదు . గెరిల్లా యుద్ధంలో విజయాన్ని సాధించడానికి తగినంత బలం ఉండదు. స్నేహపూర్వక పొరుగు దేశంపై ఆధారపడి గెరిల్లా యుద్ధం చేస్తే అది తప్పకుండా విజయాన్ని సాధిస్తుంది. ముట్టడికి గురౌతామని భయపడి చైనా కామ్రేడ్స్ మంచూరియాకు చేరేవరకు ఎదురుదాడి చేయాలని ఆలోచిచించ లేదు. మంచూరియా చేరిన తరువాత మాత్రమే ఎదురుదాడికి ప్రణాళిక వేయడం, చియాంగ్ కై షేక్ బలగాలపై విజయం సాధించడం

ప్రారంభించారు. ఇది ఒక విశిష్ట లక్షణం. గెరిల్లా యుద్ధం యొక్క ఈ బలహీనతలను మనం పరిగణనలోకి తీసుకోవాలి. భారతదేశంలో విప్లవ విజయానికి గెరిల్లా యుద్ధం సరిపోతుందని చెప్పడం జరిగింది. ఇది తప్పు. భారత దేశంలో కన్నా చైనాలో మరింత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయి. చైనాలో వారికి ప్రజా విముక్తి సైన్యం సిద్ధంగా ఉంది. మీకు సిద్ధంగా ఉన్న సైన్యం ఏమీ లేదు. భారత దేశంలో ఉన్నట్లు చైనాలో దట్టమైన రైల్వే నెట్ వర్క్ లేదు, ఇది గెరిల్లా బలగాలకు ఉపయోగకరంగా ఉండింది. విజయవంతమైన గెరిల్లా యుద్ధం జరపడానికి మీకున్న అవకాశాలు చైనా కంటే తక్కువ. పరిశ్రమల విషయంలో చైనా కన్నా భారతదేశం బాగా అభివృద్ధి చెందింది. ప్రగతి రీత్యా చూస్తే ఇది మంచిది కాని గెరిల్లా యుద్ధ దృక్కోణం నుంచి ఇది చెడ్డది. ఎన్ని సైనిక దళాలను, ఎన్ని విముక్తి ప్రాంతాలను ఏర్పరిచినా, అవన్నీ చిన్న ద్వీపాల వంటివి మాత్రమే. చైనా గెరిల్లా దళాలకు ఆధారపడడానికి స్నేహపూరిత వెనుకతట్టు దేశంగా USSR ఉన్నట్లు మీ వెనుకతట్టుగా ఏ స్నేహపూరిత దేశమూ లేదు.

ఆఫ్గనిస్తాన్, ఇరాన్, టిబెట్ వంటి ప్రాంతాలను చైనా కమ్యూనిస్టులు ఇప్పటికీ చేరుకోలేకపోతున్నారు... USSR లాగా వెనుకతట్టు దేశం ఏదీ లేదు. బర్మా? పాకిస్తాన్? ఇవన్నీ కూడా భూభాగ సరిహద్దులే – ఇక మిగిలింది సముద్ర మార్గమే. అందువల్ల ఏదో ఒక మార్గాన్ని కనుగొనడం అవసరం.

మీకు గెరిల్లా యుద్ధం అవసరమా? నిస్సందేహంగా మీకు అవసరమే

మీకు (భవిష్యత్తులో) విముక్త ప్రాంతాలూ, జాతీయ విముక్తి సైన్యమూ ఉంటాయా?

మీకు అటువంటి ప్రాంతాలు ఉంటాయి, బహుశా మీకు అలాంటి సైన్యం ఉంటుంది. కాని విజయానికి ఇది సరిపోదు. మీరు గెరిల్లా పోరాటాన్ని, కార్మికుల విప్లవకర చర్యలతో జత చేయాలి. ఇలా చెయ్యకుండా గెరిల్లా యుద్ధమొక్కటే విజయవంతం కాకపోవచ్చు. దేశ

మరియు ప్రభుత్వ జీవనాన్ని స్థంబింపజేసేవిధంగా రైల్వే కార్మికుల సాధారణ సమ్మెలను భారత కామ్రేడ్లు తీవ్రంగా నిర్వహించగలిగితే ఇది గెరిల్లా యుద్ధానికి అపారమైన సహాయమని నిరూపణ ఔతుంది. రైతుని తీసుకోండి... ఇది మీ గెరిల్లా యుద్ధం, దాన్ని మీరే చేయాలి అని చెబితే, ఈ పోరాట భారం నాపైనే ఎందుకు, కార్మికులు ఏమి చేస్తున్నారు? అని ఆ రైతు మిమ్మల్ని ప్రశ్నిస్తాడు. విప్లవ భారాన్నంతా తనపై వేసుకోవడానికి రైతు అంగీకరించడు, అతనికి తగినంత తెలివి ఉంది. పన్నులు వగైరా – అన్ని చెడులూ పట్టణాలనుండి వస్తున్నాయనే స్పృహ అతనికి ఉంది. పట్టణాలనుండి అతను మిత్రులను కోరుకుంటాడు.

పోరాట భారాన్ని కార్మికులతో కలిసి అతను మోస్తాడని మీరు చెబితే అతను అర్ధం చేసుకుంటాడు, అందుకు అంగీకరిస్తాడు. రష్యాలో మా పరిస్థితి అలాంటిది. మీరు రైతుల మధ్యనే పనిచేయడమే కాక, గెరిల్లా దళాలను ఏర్పాటుచేయడమే కాక, కార్మికవర్గం మధ్య తీవ్రంగా ఉధృతంగా పనిచేయాలి. వారిలో నమ్మకాన్ని కలిగించి మెజారిటీని మనవైపు తెచ్చుకోవడానికి కృషిచెయ్యాలి, మీరు కార్మికులలో సాయుధ దళాలను ఏర్పాటు చెయ్యాలి, కార్మికుల, రైల్వే కార్మికుల సమ్మెలకు సన్నద్ధం చెయ్యాలి, పట్టణాలలో కార్మిక దళాలను కలిగి ఉండాలి.

ఈ రెండు ప్రవాహాలూ అనుసంధానించబడినప్పుడు – విజయం లభించే అవకాశం ఉంటుంది. 1905లో రష్యాలో ప్రజలకు జారు లొంగిపోయాడు, డ్యూమా (పార్లమెంటు)ను ఇంకా ఇతర స్వాతంత్రాలనూ ఇచ్చాడు. జారు వెనుకకు తగ్గవలసి వచ్చింది.

జారులో ఇంతటి బీభత్సాన్ని (భయాన్ని) ఏది రేకెత్తించింది? రైల్వే కార్మికుల సమ్మెలు ఈ భయాన్ని రేకెత్తించాయి. రాజధాని దేశం నుండి వేరు చేయబడింది. రైల్వే కార్మికులు, కార్మిక ప్రతినిధులను మాత్రమే పీటర్స్ బర్గ్ లోకి అనుమతించారు. సరకులను గానీ మరే ఇతర వస్తువులను గానీ లోనికి రానివ్వలేదు.

విప్లవంలో రైల్వే కార్మికుల సమ్మెల యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పది, ఇది గెరిల్లా దళాలకు సహాయపడింది.

తరువాత సైనిక దళాల మధ్య, సైనికుల మధ్య పనిచెయ్యండి. అన్ని దళాలూ మా వైపుననే నిలబడేలా 1917లో మేము సైనికుల మధ్య ప్రచారాన్ని చేపట్టాము.

సైనికులను మావైపు తీసుకువచ్చినది ఏమిటి? భూ సమస్య. భూ సమస్య ఎటువంటి ఆయుధమంటే, జారు ప్రభువుల ప్రిటోరియస్ గార్డులైన కోసక్కులు కూడా దాని ప్రభావాన్ని తట్టుకోలేక పోయారు. సరైన రాజకీయాలు నిర్వహించడానికి విప్లవాత్మక మానసిక స్థితిని నాటాలి, విప్లవ వ్యతిరేక శక్తులలోనే భేదాభిప్రాయాలను రేకెత్తించాలి.

చైనా మార్గం చైనా వారికి మంచిది. పట్టణాలలోని కార్మికవర్గ పోరాటాలతో గ్రామాలలోని రైతాంగ పోరాటాలను కలిపి జమిలిగా నడపడం అవసరమైన భారత దేశానికి అది సరిపోదు. చైనా కామ్రేడ్లు అటువంటి కలయికకు వ్యతిరేకమని కొందరు అనుకుంటారు. ఇది తప్పు. నాంకింగ్ ను పట్టుకోవడానికి తన సైన్యం వెళ్ళినప్పుడు షాంఘై కార్మికులు సమ్మెకు దిగినట్లయితే లేదా ఆయుధాగారాల లోని కార్మికులు సమ్మెకు దిగితే, మావో జెడాంగ్ అసంతృప్తి చెందేవాడా? అసంతృప్తి చెందేవాడు కాడు. పట్టణాలతో మావోకున్న సంబంధాలు తెగిపోవడం వలన ఇది సంభవించలేదు. రైల్వే కార్మికులు సమ్మెచేసి, చియాంగ్ కై షేక్ ఆయుధాలను పొందే అవకాశాన్ని కోల్పోతే సహజంగానే మావో జె డాంగ్ సంతోషించేవాడు, కాని కార్మికులతో సంబంధాలు లేవు – ఇది బాధాకరమైన ఒక అవసరమే కాని ఆదర్శం కాదు. చైనా వారు చేయలేని పని, రైతాంగ పోరాటాలను కార్మికవర్గ పోరాటాలతో ఐక్యం చెయ్యడాన్ని, మీరు చేస్తే ఆదర్శ మౌతుంది.

S.A. డాంగే: మేము గెరిల్లా పోరాట సూత్రాన్ని కార్మికవర్గ భాగస్వామ్యం అవసరం లేని సిద్ధాంతంగా దాదాపు మార్చివేశాము.

కామ్రేడ్ స్టాలిన్: మావో జె డాంగ్ కు ఇది తెలిస్తే అతను మిమ్మల్ని శపిస్తాడు.(నవ్వులు) మనం తరువాతి ప్రశ్నకు వెళదాం. చియాన్ కై షేక్ యొక్క కొమింటాంగ్ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదుల చేతుల్లో తోలుబొమ్మ అయినట్లు, ప్లేవెన్ యొక్క ఫ్రెంచి ప్రభుత్వం ప్రస్తుతానికి అమెరికా సామ్రాజ్యవాదుల చేతుల్లో తోలుబొమ్మ అయినట్లు,నెహ్రూ ప్రభుత్వాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల తోలుబొమ్మలా పరిగణించవచ్చా?

నా అవగాహన ప్రకారం, చైనాలో ఉన్నంత కాలం చియాంగ్ కై షేక్ ను తోలుబొమ్మగా పరిగణించ కూడదు. ఫార్మోజాకు పారి పోయినతరువాత అతను తోలుబొమ్మగా మారాడు. నెహ్రూ ప్రభుత్వాన్ని తోలు బొమ్మ ప్రభుత్వంగా నేను పరిగణించ లేను. అతని వేర్లు (roots) ప్రజలలో ఉన్నాయి. ఇది బావో దాయ్ ప్రభుత్వం లాంటిది కాదు... బావో దాయ్ నిజంగానే ఒక తోలుబొమ్మ. అందుచేత భారత దేశంలో రైతాంగ సాయుధ పోరాటం ప్రధాన పోరాట రూపం అని భావించలేమని అర్ధం అవుతుంది. అత్యున్నత పోరాట రూపం అని చెప్పడం అవసరమేమో? అత్యున్నత పోరాట రూపానికి దారితీసే భిన్నమైన పోరాట రూపాలు ఉన్నాయి. రైతాంగానికి: భూ యజమానుల బహిష్కరణ, వ్యవసాయ కార్మికుల సమ్మె, కౌలు రైతులు భూయజమానుల సేవలనుండి తప్పుకోవడం, భూస్వాములతో వ్యక్తిగత సంఘర్షణలు, భూయజమానుల భూములను స్వాధీనం చేసుకోవడం, ఆ తరువాత అత్యున్నత పోరాట రూపంగా గెరిల్లా పోరాటం. కార్మిక వర్గానికి: స్థానిక సమ్మెలు, (బ్రాంచి) శాఖ సమ్మెలు, రాజకీయ సమ్మెలు, ఒక తిరుగుబాటు కు ద్వారి తీసే విధంగా రాజకీయ సమ్మెలు, ఆతరువాత అత్యున్నతదశ పోరాట రూపంగా సాయుధ తిరుగుబాటు. అందుచేత గెరిల్లా పోరాటం దేశంలో ప్రధాన రూపం అనిచెప్పలేం. దేశంలో అంతర్యుద్ధం జోరందుకుందనిచెప్పడం కూడా అవాస్తవం. తెలంగాణలో భూములను స్వాధీనం చేసుకున్నారు కానీ అది సరిపోదని రుజువయ్యింది. ఇది పోరాటానికి నాంది మాత్రమే కానీ అది పోరాట ప్రధాన రూపం కాదు, ఈ ప్రధాన రూపానికి భారత దేశం ఇంకా దూరంగా ఉంది.

రైతు చిన్న విషయాలపై పోరాడడం నేర్చుకోవాలి – కౌళ్ళ తగ్గింపు, భూస్వామికి చెల్లించే పంట వాటాలో తగ్గింపు వగైరా. సాయుధ పోరాటం గురించి ఒక్క మారుగా మాట్లాడడం కాక ఇలాంటి చిన్న సమస్యలపై కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం అవసరం. మీ పార్టీ బలహీనంగా ఉన్నందున, మీరు కనుక విస్తృత సాయధ పోరాటాన్ని ప్రారంభిస్తే, మీకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురౌతాయి.

అవసరమైన దిశలో ప్రజా పోరాటాన్ని నడిపించడానికీ, కొన్ని సందర్భాలలో ప్రజలను ఆపడానికి కూడా, పార్టీ బలపడడం అవసరం. 1917లో మేమెలాప్రారంభించాం?

సైన్యం లోనూ, నావికా దళం లోనూ మాకు చాలా మంది సానుభూతిపరులు ఉన్నారు, మాస్కో, లెనిన్ గ్రాడ్ల సోవియట్లు మా చేతుల్లో ఉన్నాయి. కాని మేము కార్మికుల తిరుగుబాటు ఉద్యమాన్ని నిలిపాము. తాత్కాలిక ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని కార్మికులు డిమాండు చేశారు. కాని లెనిన్ గ్రాడ్ గేరిసన్ మాచేతులలో లేనందున,అప్పుడు ఇది మా ప్రణాళికలోకి చేరలేదు. 40నుండి 50 వేల కార్మికులు పనిచేస్తున్న పుతిలోవ్ ఫేక్టరీ కార్మికులు జులైలో ప్రదర్శనలు ప్రారంభించారు. నావికులూ, సైనికులూ కూడా ఈ ప్రదర్శనలలో చేరారు. తాత్కాలిక ప్రభుత్వాన్ని పడగొట్టాలని వారు డిమాండు చేశారు. ఈ డిమాండ్లతో వారు కేంద్ర కమిటీ కార్యాలయానికి వచ్చారు. మేము చెయ్యాలనుకుంటున్న తీవ్రమైన తిరుగుబాటుకు కావలసిన సన్నాహాలన్నీ ఇంకా పూర్తికాలేదన్న విషయం మాకు తెలుసు కనుక మేము వారిని ఆపాము. ప్రజలు ముందుకు కదిలినప్పుడు, తిరుగుబాటుకు వస్తుగత అంశం (objective factor) ఉనికిలోకి వచ్చింది కాని క పార్టీ ఇంకా సిద్ధంగా లేనందు వలన ఆత్మాశ్రయ అంశం (subjective factor) ఇంకా లేదు.

తిరుగుబాటు సమస్య ఒక్క నెలలో, సెప్టెంబరు లోనే, పరిష్కారమైంది. తిరుగుబాటును జరపాలని మేము నిర్ణయించుకున్నాము కానీ అది అతి రహస్యం. దీని

గురించి మేం ఎక్కడా ప్రచురించలేదు. పాలిట్ బ్యూరో సభ్యులైన కామేనేవ్, జినోవీవ్ లు తిరుగుబాటును దుస్సాహసంగా భావించి, తిరుగుబాటును వ్యతిరేకిస్తూ ప్రచురించినప్పుడు, లెనిన్ వారిని ద్రోహులుగా ప్రకటించాడు. మా తిరుగుబాటు పథకాలను వారు శత్రువులకు అందించారని చెప్పాడు. అందుచేత తిరుగుబాటును గురించి ఎప్పుడూ అరవకండి. అలా అరుస్తే ఊహించని విధంగా జరిగే తిరుగుబాటుకు సంబంధించిన రహస్యం వెల్లడైపోతుంది.

ప్రజల ముందుకు వచ్చి సాయుధ తిరుగుబాటును గురించి వారిని అడగండి అని... కామ్రేడ్ చంద్ర రాజేశ్వర రావు ఇక్కడ చెప్పారు. ఇదెప్పుడూ చేయగూడదు. మీ పథకాల గురించి ఎప్పుడూ కేకలు వేయకండి, వాళ్ళు మీ అందరినీ అరెస్టు చేస్తారు. మాకు తిరుగుబాటు అవసరమని రైతులు చెప్పారని అనుకుందాం, అయినా దీనర్థం మనం ప్రజలను అనుసరించాలని కాదు; ప్రజల వెనుక తోకలా వెళ్ళాలని కాదు. నాయకత్వం అన్న పదం ప్రజలను తమ వెంట తీసుకువెళ్ళడాన్ని సూచిస్తుంది. ఒక్కొక్కప్పుడు ప్రజలు తమ ప్రాంతంలో సంభవించే సంఘటనలనూ, వాస్తవాలనూ దృష్టిలో ఉంచుకుని తిరుగుబాటుకు తాము సిద్ధంగా ఉన్నామంటారు. మొత్తం దేశాన్ని దృష్టిలో ఉంచుకుని దేశ వ్యాపితంగా తిరుగుబాటు సాధ్యమా కాదా అని ఆలోచించరు. ఈ ప్రశ్నను కేంద్ర కమిటీ నిర్ణయించాలి. ఇది స్పష్టంగా ఉంటే మనం తరువాతి ప్రశ్నకు వెళ్ళవచ్చు.

భారత కామ్రేడ్స్ : అవును, ఇది స్పష్టంగా ఉంది.

కామ్రేడ్ స్టాలిన్: ఒక పార్టీ సభ్యుని నిబద్ధతపై అనుమానం వస్తే, ఆ సభ్యునికి పార్టీ సంస్థలు మరణ శిక్ష విధించవచ్చా అని మీరు అడుగుతున్నారు. అలా చేయగూడదు. పార్టీ కేంద్ర కమిటీ విధించగలిగిన అత్యంత పెద్ద శిక్ష పార్టీ నుండి బహిష్కరణ అనీ, కానీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, కొందరు పార్టీ సభ్యులు విప్లవం యొక్క చట్టాలను ఉల్లంఘిస్తే,

అప్పుడు ప్రభుత్వం తన బాధ్యత గా ప్రాసిక్యూషన్ నిర్వహిస్తుంది అనీ లెనిన్ నిరంతరం మనకు బోధించేవారు. శత్రువు పట్ల వ్యక్తిగత హింసకు పాల్పడడానికి కామ్రేడ్స్ తరచుగా మొగ్గు చూపుతారని మీ డాక్యుమెంట్లు కొన్ని తెలియజేస్తున్నాయి. రష్యా కామ్రేడ్లను మీరు ఈ విషయం గురించి అడిగితే, వ్యక్తిగత హింసను తిరస్కరించే స్ఫూర్తిని కల్పిస్తూ పార్టీ ఎల్లప్పుడూ మాకు శిక్షణ ఇచ్చిందని మేము మీకు తప్పక చెప్పాలి. మా ప్రజలు భూస్వామికి వ్యతిరేకంగా పోరాడుతుంటే, ఆ సంఘర్షణలో భూస్వామి చనిపోతే, ఈ పోరాటంలో ప్రజలు పాల్గొన్నంతవరకూ దానిని వ్యక్తిగత హింసగా మేము పరిగణించము. పార్టీ తనంత తానుగా భూస్వామిని చంపడానికి దళాన్ని పంపితే, ఆ చర్యలో ప్రజలు పాల్గొనకపోతే, వ్యక్తిగత హింసావాదానికి మేము వ్యతిరేకం, గనుక మేము దీనిని ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తాము. ప్రజలు నిష్క్రియాపరిస్థితిలో ఉన్నప్పుడు, అటువంటి వ్యక్తిగత హింసావాద కార్యకలాపాలు ప్రజల క్రియాశీల పాత్ర యొక్క స్ఫూర్తిని చంపివేస్తుంది, ప్రజలలో నిష్క్రియాపరత్వాన్ని పెంపొందిస్తుంది. అంతే కాదు, ప్రజలు పరిస్థితిని ఈ విధంగా అర్థం చేసుకుంటారు: 'మేము కార్యాచరణలో పాల్గొనలేము, ఎవరో కొందరు హీరోలు మా తరఫున పనిచేస్తారు'. ఆ విధంగా ఒక ప్రక్కన హీరోలు, మరొక ప్రక్కన పోరాటాలలో పాల్గొనని గుంపు ఉంటాయి. ప్రజలకు శిక్షణ, వారి కార్యకలాపాల నిర్వహణ కోణంనుండి చూస్తే, అటువంటి దృక్పథం చాలా ప్రమాదకరమైనది. రష్యాలో అటువంటి పార్టీ, సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ – ఉండేది. మంత్రి వర్గంలోను ముఖ్యులను భయభీతం చెయ్యడానికి ఆ పార్టీకి ప్రత్యేక దళాలు ఉండేవి. మేము ఎల్లప్పుడూ ఈ పార్టీకి వ్యతిరేకంగా నిలిచాము. ఈ పార్టీ ప్రజల మధ్య గౌరవాన్ని కోల్పోయింది. హీరోలు, గుంపు సిద్ధాంతానికి మేము ఎల్లప్పుడూ వ్యతిరేకం.

ప్రస్తుత సమయంలో భారత దేశంలో భూమిని జాతీయం చేసే అంశాన్ని ఎలా ముందుకు తీసుకు రావాలి అని కూడా మీరు అడుగుతున్నారు?

ప్రస్తుత దశలో మీరు ఈ డిమాండును ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం లేదు. ఒక పక్క భూస్వాముల భూముల పంపకానికి డిమాండు పెడుతూ, అదేసమయంలో మరో పక్క భూమిని ప్రభుత్వాధీనం చెయ్యాలని ఎన్నడూ చెప్పకండి. జనతా ప్రజాస్వామిక దేశాలలో ఎక్కడా కూడా భూమిని జాతీయం చెయ్యాలని ప్రకటించలేదు, చైనాలో కూడా ఇంతే. జనతా ప్రజాస్వామిక దేశాలలో వారు ఈ సమస్య పట్ల ఎలా వ్యవహరించారు? వారు అక్కడ భూమి అమ్మకం, కొనుగోళ్లను నిషేదించారు. ఇదీ జాతీయాకరణకు అక్కడ ఎంచుకున్న పద్ధతి. ప్రభుత్వం మాత్రమే భూమిని స్వంతం చేసుకోగలదు. వ్యక్తుల చేతుల్లో భూమి పేరుకుపోవడాన్ని ఆపాలి. భూమిని జాతీయం చెయ్యాలని డిమాండు చెయ్యడం ఇప్పుడు మీకు అననుకూలంగా ఉంటుంది.

మీ సహచరులలో కొందరు భారతదేశంలో అంతర్యుద్ధం ప్రారంభమైందని భావిస్తున్నారు. అంతర్యుద్ధం గురించి మాట్లాడడానికి ఇంకా సమయం రాలేదు. తొందరపాటు. అంతర్యుద్ధానికి అనువైన పరిస్థితులు అభివృద్ధి చెందుతాయి కాని అవి (మీ దేశంలో) ఇంకా అభివృద్ధి చెందలేదు.

ఇప్పుడు మీరు ఏమి చెయ్యాలి?

మీకు కార్యక్రమం లాంటిది, లేదా ఏదైనా కార్యవేదిక, ఉంటే మంచిది. సహజంగానే మీలో అసమ్మతి ఉంటుంది. మామధ్య గూడా అసమ్మతి ఉండేది, కానీ మెజారిటీ ఏ నిర్ణయం చేసినా అదే శాసనం అవుతుందని మేము ఒక నిర్ణయానికి వచ్చాము. ఈ మెజారిటీ నిర్ణయంతో ఏకీభవించని కామ్రేడ్లు సహితం నిజాయితీతో పార్టీ నిర్ణయాలను అమలుజరిపారు. ఆ విధంగా పార్టీ ఒకే మార్గంలో నడిచింది. మీరందరూ చర్చను కోరుకుంటున్నారు. శాంతియుత సమయాల్లో దీనిని ఆమోదించవచ్చు. కాని మీ దేశంలో ఒక విప్లవ పరిస్థితి అభివృద్ధి చెందుతోంది. అటువంటప్పుడు ఇటువంటి చర్చలలో మీరు మునిగి కూడదు.

అందుకనే మీపార్టీలో మీరు చాలా తక్కువమంది ఉన్నారు. అంతూ పొంతూ లేని మీ చర్చలు ప్రజలను అయోమయానికి గురి చేశాయి. జారు పాలనలో వీలైనంతమేరకు బోల్షివిక్కులు 1903 నుండి 1912 వరకు బహిరంగ చర్చలు కొనసాగించారు మెన్షివిక్కులనుండి విడిపోవాలనే మార్గంలో ఉన్నాము కనుక, మెన్షివిక్కులను గెంటివేసే ఉద్దేశంతో బహిరంగ చర్చలు కొనసాగించాం. పార్టీ లోపల శత్రువులు ఉన్న అటువంటి పరిస్థితి మీకు లేదు. ఆ తరువాత 1912లో మేము మెన్షివిక్కులను గెంటివేసి మా పార్టీని నిర్మించుకున్నాము. పార్టీ ఒక్కటయింది. అప్పుడు కూడా భిన్నాభిప్రాయాలు ఉండేవి. మేము చిన్న చిన్న సమూహాలుగా సమావేశమై సమస్యలపై చర్చించుకొనే వారం, మెజారిటీ నిర్ణయించినట్లు మేమందరం పనిచేశాము.బోల్షివిక్కులు అధికారంలోకి వచ్చిన తరువాత మేము దిగకూడదని భావించిన చర్చలను పార్టీపై బలవంతంగా ట్రాట్స్కీ రుద్దాడు. పార్టీ సత్యానికి వ్యతిరేకంగా పోరాడాలని కోరుకుంటున్నట్లు, పార్టీ చర్చించడానికి ఇష్టపడడం లేదని రెచ్చగొట్టేవిధంగా ట్రాట్స్కీ ప్రకటించాడు. మేము చర్చను ప్రారంభించాము, ట్రాట్స్కీని ఓడించాము. ఈ చర్చకు వ్యతిరేకంగా మొత్తం పార్టీ నిలిచింది. పార్టీ ఎంతోకొంత సజాతీయంగావుంటే , సైద్ధాంతిక ఐక్యత ఉంటే అటువంటి పార్టీకి చర్చలు అవసరంలేదు. చర్చలు చిన్న చిన్న బృందాలలో జరగాలి, అచ్చులో కాదు. మెజారిటీ నిర్ణయం ఏదైతే అదే శాసనం.

అజయ్ ఘోష్ : కామ్రేడ స్టాలిన్ చెప్పినది సరైనది. బహిరంగ చర్చ ఇకపై మాకు ఆమోదయోగ్యం కాదు.

కామ్రేడ్ స్టాలిన్: మా పార్టీలో 5,600,000ల పార్టీ సభ్యులూ 800,000 క్యాండిడేట్ సభ్యులూ ఉన్నారు. క్యాండిడేట్ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?మొదట్లో పార్టీలో సభ్యులను చేర్చుకొనే బదులు పార్టీలో చేరాలనుకొనే వారిని పరీక్షించేవారం. కొందరు నాలుగేళ్ళు, ఐదేళ్ళు వేచి ఉన్నారు, మేము వారిని పరీక్షించేవారం, వారికి శిక్షణ ఇచ్చాము.

చాలామంది పార్టీలో చేరాలనుకున్నారు. కానీ వారిని మొదటగా పరీక్షించాలి, రెండవది వారికి శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రాథమిక సోషలిష్టు విద్య అవసరం, ఆ తరువాతే పార్టీలో చేర్చుకోవడం. మా ఆచరణలో అభ్యర్థిత్వ వ్యవస్థ (institution of candidacy) సరియైనది అని రుజువైంది. మాపార్టీ చుట్టూ చాలా పెద్ద సానుభూతిపరుల పొర ఉంది. కానీ కొత్త సభ్యులతో పార్టీని పెంచకూడదు. పార్టీని అతిగా విస్తరించ కూడదు. ప్రధానమైన విషయం ఏమిటంటే పార్టీలో చేరిన వ్యక్తికీ ఉన్నత గుణాలు ఉండాలి, పార్టీ సభ్యుల పరిమాణం ముఖ్యం కాదు.

ఏ పరిస్థితులలో గెరిల్లా యుద్ధాన్ని చేపట్టవచ్చు అని కూడా మీరు నన్ను అడుగుతున్నారు. అభివృద్ధిచెందిన దేశాలలో గెరిల్లా యుద్ధానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఏమీ ఉండక పోవచ్చు. అక్కడ గెరిల్లాలు త్వరగా దొరికిపోతారు. మధ్యస్తంగా అభివృద్ధి చెందిన లేదా వెనుకబడిన దేశాలలో గెరిల్లా యుద్ధానికి ఒక ప్రాముఖ్యత ఉంది. ఉదాహరణకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కాని లేదా జర్మనీలో కాని గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించడం చాలా కష్టం. అక్కడ ముఖ్యాగా అనేక చాలా పెద్ద పట్టణాలు, బాగా అభివృద్ధి చెందిన రైల్వే నెట్ వర్క్, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నాయి, ఈ పరిస్థితులలో గెరిల్లాలు వెంటనే దొరికిపోతారు. అందుచేత విస్తృత ప్రజానీకమే తమను తాముహీరోలుగా భావించాలంటే, ఈ హీరోలు తమను తాము ప్రజల వాంఛలను నెరవేర్చేవారుగా భావించాలి. శత్రువుకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన ఈ ప్రత్యేక చర్యలు ప్రజలను నిష్క్రియాపరత్వం వైపు నెడుతాయి కాని కార్యాచరణ పెరుగుతుంది. తెలగాణాలో ఉద్భవించిన దానిని అన్ని విధాలా సమర్థించాలి. అవి అంతర్యుద్ధ మొదటి మొలకలు. కానీ గెరిల్లా యుద్ధం ఒక్కదానిపైనే ఆధారపడకూడదు. అది సహాయకారే కాని దానికి కూడా సహాయం అవసరం.

ప్రజలలో, కార్మికుల మధ్య, సైన్యంలో , మేధావులలో , రైతాంగంలో ఎక్కువగా పని చెయ్యడం అవసరం. కార్మికులలో సాయుధ దళాలను ఏర్పాటుచేస్తే, సాధారణ గందరగోళం

ఏర్పడినప్పుడు సరైన సమయంలో వారు ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకుంటారు. లెనిన్ గ్రాడ్ లో మాకు కార్మిక గార్డులు ఉన్నారు, వారికి మేము శిక్షణ ఇచ్చాము, తిరుగుబాటు సందర్భంలో కార్మికులు గొప్ప సేవలందించారు, వారు వింటర్ ప్యాలెస్ ను స్వాధీనం చేసుకున్నారు, మా రైతులకు కార్మికవర్గం వైపు నుండి గొప్ప సహకారం లభించింది. సాధారణంగా సమాజంలోని అన్ని వర్గాలలోనూ కార్మిక వర్గంపైన రైతాంగానికి గొప్ప నమ్మకం ఉంది. ఈ రెండు పోరాటా రూపాలను, రైతాంగ మరియు కార్మిక పోరాటాలను, రైతాంగ తిరుగుబాట్లను, కార్మికుల తిరుగుబాట్లను, ఐక్యం చెయ్యడం అవసరం.

ఇండోనీషియాలో జరిగిన ఘటనలు మీకు గుర్తు ఉండే ఉంటాయి. ఇండడోనీషియాలో కమ్యునిష్టు పార్టీ నాయకత్వం చాలా మంచిది. కాని వారు అకాల తిరుగుబాటుకు రెచ్చగొట్టబడ్డారు. వారు మంచివారు, గొప్ప చరిత్ర కలవారు, ధైర్యశాలురు కాని రెచ్చగొట్టబడి నశించిపోయారు.

కార్యక్రమమో లేదా కార్యాచరణ వేదికో మీకు ఉంటే మంచిది. ఈ కార్యక్రమానికి లేదా వేదికకు వ్యవసాయక విప్లవాన్ని కేంద్ర బిందువుగా ఉంచండి.

నెహ్రూ విదేశాంగ విధాన స్వభవం మేమిటి అని కూడా మీరు నన్ను అడిగారు. నెహ్రూ విదేశాంగ విధానం, తాను అమెరికా విధానాలకు వ్యతిరేకమని చూపడానికి ఉద్దేశించిన ఎత్తుగడ, ఒక నాటకం. ఆచరణలో నెహ్రూ ప్రభుత్వం ఆంగ్లో అమెరికన్ల తరఫున నిలుస్తుంది.

చర్చలు జరిపినందుకుగానూ కామ్రేడ్లు రావు, డాంగే, ఘోష్, పున్నయ్యలు కామ్రేడ్ స్టాలిన్ కు ధన్యవాదాలు తెలిపి, కామ్రేడ్ స్టాలిన్ ఆదేశాలను అనుసరించి తమ కార్యకలాపాలన్నిటినీ పునఃపరిశీలన చేస్తామనీ, ఆ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తామనీ ప్రకటించారు.

కామ్రేడ్ స్టాలిన్: నేను మీకు ఆదేశాలు ఏమీ ఇవ్వలేదు. మీకు సూచనలు మాత్రమే చేశాను. ఇది మీరు తప్పనిసరిగా చేయవలసిన కర్తవ్యం కాదు. మీరు దీనిని స్వీకరించనూ వచ్చు లేదా తిరస్కరించనూ వచ్చు.

ఈ సంభాషణ మూడు గంటలు పైగా జరిగింది.

V. గ్రిగోరిన్ చే తీసుకోబడిన నోట్స్ 10-11-51

V.గ్రిగోరిన్ సంతకం

టైపు చెయ్యబడిన స్క్రిప్టు

**RGASPI F. Op. 11 D. 310, LL. 71-86.**

రష్యా ప్రభుత్వ సోషల్ మరియు పొలిటికల్ చరిత్ర ఆర్చిప్ అనుమతితో ప్రచురించబడింది.

రష్యా భాష నుండి ఆంగ్ల అనువాదం: విజయ్ సింగ్

ఆంగ్ల ప్రతి నుండి తెలుగు అనువాదం : యార్లగడ్డ వెంకట రావు.

Record of the Discussions of J.V. Stalin with the Representatives of the C.C. of the Communist Party of India Comrades, Rao, Dange, Ghosh and Punnaiah.
9th February 1951

# Introduction

In this interview Stalin gave his views on the questions raised by the leadership of the CPI. The Soviet leader adverted to the essential differences between China and India in terms of the development of the economy and the railway network which affected the necessity of differing tactical lines in these countries. In the suggestions given by Stalin to the Indian communists he drew extensively on the experiences of the Russian and Chinese revolutions. The latter observations are of particular value as they give his appraisal of the great Chinese revolution shortly after its spectacular victories.[1] Stalin's evaluations of the course of the Chinese revolution, the specifics of the Chinese path which he held up as an exemplar to the CPI leaders differ enormously from the interpretations placed on that path by those who aspire to that route in contemporary India with regards to the role of the working class and the peasantry. Stalin stressed the necessity of the role of both of these classes in the Indian revolution and particularly in the armed revolution. He noted the inclination to individual terrorism in the Indian communist movement. Regarding the Telengana movement Stalin observed that it was necessary to support what were the first sprouts of civil war.

Stalin's understanding of the problems before the CPI exerted a profound effect on the course of the history of the party as it led to the recasting of the party approach to the understanding of the character of the Indian state, the stage of revolution, the path of revolution, and the nature of armed revolution and armed struggle, the role of the working class and the peasantry in the revolutionary process in India. This found its expression in the formulation of the new party documents which were drafted in 1951 shortly after the Moscow meetings between the representatives of the CPI and the CPSU (B).[2]

The resolution of the questions of the Indian revolution worked out in 1951, however, proved to be short-lived. With the changes in the Soviet Union after 1953 and the 20th Congress of the CPSU three years later there occurred a corresponding change in the programmatic and tactical perspectives of the CPI: the stage of people's democratic revolution was dropped in favour of a national democratic revolution which would have an enhanced role for the national bourgeoisie, and revolutionary strategies were replaced by peaceful and parliamentary ones.[3] The CPI has remained within the frame of the theses

